# ఇదింతే

రచన : "రాపాక",

చిత్ర విచిత్ర మైన జగత్తు. వింత వింతలయిన విశేషాలలో విశ్వవ్యాప్తమయిన జీవరాశి. సప్రాణియుతము, సౌందర్య వంతము, సంస్కృతీ సభ్యతా సంయుత సర్వాంగ ప్రదేశములో భారత మణిమాలా తోరణపూస; ఒకప్పటి అన్నపూర్ణ ఔదార్యమందసం, ఔన్నత్యానికి గనని 'అదే కొల్లూరు' ఆగ్రామ మంతా బ్రాహ్మణకుటుంబీకులే, అది నేటి కొల్లేరు. పన్నెండు క్రోసుల పట్నం శ్మశానమైంది. అది ఒకనాటి కథ, ఇది యీనాటి కథ.

అలనాటి బ్రాహ్మణాగ్రహారం. కలిమిలేమి నివాసం. ఆహితాగ్నుల నిలయం. ఆహితాగ్నులంతా కాల గర్భంలో కలిసిపోయారు. శేషించిన యిళ్ళల్లో రైతు కూలీలు కాపురాలుంటున్నారు. ఒకప్పటి అరివైయిళ్ళ ఆరామం. ఇప్పుడది రెండు మూడిళ్ళ విరామం. ఏపాపాల చేతనో? ఏకర్మ విపరిపాకము చేతనో? బ్రాహ్మణ కొంపలు జీర్ణ శీర్ణ భ్రష్ట నామావశిష్టాలై పోయాయి. తోటలన్నీ కూలి కాపురాలయ్యాయ్.

అవినీతి కాలవాలయం, అత్యాచారాల ఆకరం. వినూత్న నోటుల విపణి భాండాగారం, లంచాలకు పంచాది. అభిసారికల కతిగరీయం, జూదరుల ఖాండవవనం. ఉత్తమ విరహితరిత్త పేట; క్రొత్త కొల్లేరు ప్రక్కపల్లె; రోజు రోజుకూ పెరిగి పోతూ పట్నం అయిపోతూ వుంటే దాన్నాను కొని వున్నదీనికి మాత్రం దినదిన క్షీణమే.

రెండేళ్ళ క్రిదట ఎనిర్భు కాలేయా? అన్నె యీయేడూ కావేయ్. ఎక్కడగ్గి పుట్టిందో? అక్కడే మళ్ళా అగ్గిపుట్టింది. అప్పుడు ప్రయోగాలనీ పైశాచిక తంత్రాలన్న భూతవైద్యులచే మూడు మాసాలు చేయించాయి. ఆమూడు మాసాలూ యీవూరు కాలుతూనే వుంది.

అయినా యీయేడు మళ్ళా 'ద్వివార్షికం' గా కాలింది.

'బుగత గారూ సాలాసిత్రంగా వుంది. ఇదేటో! యిలా జరుగుతూనే వుంది! పాపం. ఏటి? పాలుపోకుండా వుంది అన్నాడు సూరపు నాయుడు.

'ఏం పరవాలేదు, వాస్తుశాంతి చేయిస్తే అదోషం పోతుందిక.

'అలాటి వెన్నో లోగడ సేయించాం'

'బాబూ! దండాలు, మమ్మల్ని సూడండి. మలమల మాడిపోతున్నాం. అప్పుడూ యిప్పుడూ మా కూలోళ్ళ లాంపలే కాలిపోతున్నా' యన్నాడు బైరాగి.

ప్రక్కనే విన్న-వింటూన్న మాష్టారు 'దీని వెనుక, ఏదో కథవుండాలోయ్' అన్నారు.

'బాబూ! బోలెడు కథ వుంది' అన్నాడు పెంటన్న సూరపు నాయుడు మేష్టారి దగ్గర సెలవు తీసికొని వెళ్ళి పోయేవఱకు పెంటన్న మాట్లాడలేదు.

'ఏమిటోయ్? ఆ కథ!'

'బాబూ! 150 ఇళ్ళు కాలిపోయాయ్. తాసీల్దారు గారు ఇంటికి నూరు రూపాయలు, అరడ్డలు బియ్యం, యిచ్చినారు ఆ మహాప్రభువు ఎల్లినెంటనే అడ్డెడు బియ్యం, పది రూపాయలు. ఆర్.ఐ గారు, పెద్దలూ అందరిదగ్గరా కమూలు చేశారు. ఏటి సేస్తాం బాబూ! పొట్టలు సేత్తో పట్టకొని కట్టెనిచాం! అరయేడు కూలోళ్ళం సగం భూములమ్మేసినాం. ఈయేడు వున్న భూములన్నీ అమ్మేసి యిపాక పట్నంపోయి, కూలో నాలో సేసు కొని కలో గంజో? తిని పెళ్ళాం-పిల్లన్ని పోషించు కుంటాం.

---


కోల్పగలదని తాము విశ్వసిస్తున్నామంటూ శ్రీ ప్రసాద్ తమ ప్రసంగాన్ని ముగించారు.

పత్రికా ప్రపంచం తరఫున శ్రీ 'శాగడా' శర్మ, 'పత్రిక' శ్రీనివాస్. 'జ్యోతి' షణ్ముఖం, 'ఈనాడు' శ్రీ వారరావు, 'వెండితెర' దేవానంద్‌లు ప్రసంగిస్తూ శ్రీ రాజేంద్రప్రసాద్ తలపెట్టిన సంక్షేమ పథకం విజయవంతంగా సాగటానికి తాము మనస్ఫూర్తిగా సహకరించగలమని వాగ్దానం చేశారు. శ్రీ గిడుగు రామారావు, ది మెయిల్, వందన సమర్పణ చేశారు.

"పిచ్చి మా రాజు" చిత్రంకోసం అమిత వ్యయప్రయాసలతో నిర్మించబడిన సెట్‌ను శ్రీ రాజేంద్రప్రసాద్ పత్రికా విలేఖరులకు స్వయంగా చూపారు. అంతేగాదు సెట్‌లోని భాగమైన పెట్లదారిన క్రిందనుండి పై అంతస్తు దాకా మేస్వయంగా కారు నడపి అందరిని ఆశ్చర్య చకితుల్ని చేశారు. దీన్నిబట్టి ఆ సెట్ నిర్మాణానికి అంత వ్యయం ఎందుకైందో వెల్లడవుతుంది.

1976 జనవరి నెలలో విడుదలకు సంకల్పించబడిన ఈ చిత్రంలో శోభన్‌బాబు, మంజుల, రాజ్‌బాబు అల్లు రామలింగయ్య, అంజలీదేవి, యస్. వరలక్ష్మి. రావు గోపాలరావు. ధూళిపాళ ప్రముఖ భూమికల్ని నిర్వహిస్తున్నారు.

ఎల్‌టెక్స్
మోటారులు
పంపులు



ఎలెక్ట్రిక్ మోటార్లను, పంపులను విరివిగా వాడి, సరకు ఉత్పత్తిని అభివృద్ధి పరచుకోండి.

ఆంధ్ర ప్రభుత్వము వారిచే తక్కావి కంతులలో అంగీకరించ బడినది.

: తయారించువారు :

Grams : "DIECAST" Phones : 34261 & 34262

ఎల్‌టెక్స్ ఇంజనీరింగ్ కార్పొరేషన్ (ప్రై), లిమిటెడ్,

గణపతి. కోయంబత్తూరు - 641006

బ్రాంచి : 331-333, తంబుచెట్టి వీధి, మదరాసు-1 (ఫోన్ : 22651)

'ఇటు సూడండి. పగలల్లా ఎండలో మలమలమాడి తాటి సెట్లల్లో తల దూర్చుకొని ఆ కాయలన్నీ ఏరుకొని, అవి అమ్ముకని యీరాతిరికి బియ్యం కొనుక్కున్నా.

అదీ సాలక యీ 'తాటితేంగ'తో నేనూ, నా పెళ్ళాం కడుపు నింపుకొంటాం. ఉన్నోళ్ళకే బాధ లేదు.

బైరాగీ-వెంటన్నల సంభాషణ విని మాష్టారు 'బుగతల భూములు తిన్న ఫలితమోయ్' అన్నారు.

'బావ్వూ, బుగతలిద్దరు రెండూ కాలి పోయాయ్'.

'ఆ బుగత లెన్ని కొంపల్ని కూల్చారో? ఎందర్ని బాధించారో?'

'లేదు బాబూ!'

'ఓయ్, వాళ్ళే ఆపని చేయ నక్కరలేదు. వాళ్ళు పూర్వులు చేస్తే వీళ్ళనుభవించాలి. వీళ్ళనుభవించక పోతే వీళ్ళ పిల్లలు అనుభవించాలి! అన్నారు మేష్టరు గారు.

'ఏమో బాబూ! డబ్బున్న వాళ్ళు నిబ్బరంగా వున్నారు.'

'అయితే మీవూళ్ళో అరాచక మేమిటి'?

"అరాచకమని అడుగుతున్నారా! అంతా అరాచకమే. పంచదార బస్తారాంగానే ఎవ్వరికీ కేజీ పంచదార యివ్వరు. ఆళ్ళలో ఆళ్ళే పంచేసుకుంటారు. ఎవకైనా నోరున్న వాడుంటే ఆడి నోటినిండా పోసేస్తారు. సేతులున్న వాడుంటే సేతినిండా యెట్టేస్తారు. మొదట పెసిడెంటు మంచోడే. కాని యిప్పుడు పక్కనున్న పచ్చిగాళ్ళు, పక్కా దగాబాజీలు సేరి అణ్ణి మార్చేశారు. ఏటి సెప్తాం బాబూ!"

"అయితే, నేనోం ఉపాయం చెప్తా. వింటావా?"

"యిసీ, నేను సేసేదేటి బాబూ!"



# వార్త

రచన :
శ్రీ ఆడారి వెంకటరమణ

"నాన్న పోయాడు. వెంటనే బయల్దేరు" టెలిగ్రామిచ్చి పైకొచ్చాడు, విచారంగా శంకరం. కడుపులో యమ ఆకలిగా ఉంది. పోస్టాఫీసు ప్రక్కనే ఉన్న కిళ్ళీ బడ్డీలో ఒక సిగరెట్ కొని ముట్టించాడు రోడ్డు మీది నడక మొదలెట్టాడు. ఆకలిగా ఉండడం మూలాన సిగరెట్ రుచించలేదు. సగం కూడా కాలకుండానే దూరంగా విసిరేసాడు. రోడ్డుమీద జనం సందడిగా అటూ ఇటూ తిరుగుతున్నారు. తనలాగే తండ్రిపోయిన వారు మాత్రం ఈ జనంలో ఉండి ఉండవొచ్చుగాక ఈ రోజే పోయినవారు మాత్రం ఈ జనంలో ఉండక పోవొచ్చు.

శంకరం నడుస్తున్నాడన్నమాటేగాని మనసు పరిపరి విధాలా పోతోంది. గాజులూ, బొట్టూ, పూలూ లేని అమ్మను తలచుకొంటే కడుపులో దేవినట్టుగా ఉంది. పోనీ వాటిని బలవంతంగా పట్టుబట్టి తనుంచేస్తే?... అసాధ్యం!! తరతరాలనుండీ వేళ్ళు పాతుకుపోయిన దురాచారాన్ని తను పెకలించగలడా? సమాజాన్ని ధిక్కరించే శక్తి సామర్థ్యం తనకున్నాయా? అంతెందుకు... అసలు అమ్మ వొప్పుకుంటుందా?

'హల్లో శంకర్ ఎక్కడ్నుండి" ఆలోచనల్ని కట్టిపెట్టి అటు తిరిగి చూసాడు శంకరం. స్నేహితుడు నారాయణ

"పోస్టాఫీసునుండొస్తున్నాను. టెలిగ్రామిచ్చి" చెప్పాడు శంకరం.

"టెలిగ్రా మెక్కడికోయ్? ఏమిటి సంగతి?" అమాయకంగా అడిగిన అడిగిన నారాయణ ప్రశ్నకు సమాధానం చెప్తుంటే శంకరం గొంతు రుద్ధమయింది.

"మా నాన్నగారు పోయారు రాత్రి. మా అన్నయ్యకు టెలిగ్రామిచ్చాను."

"అయ్యో పాపం, ఎలా పోయారు?"

"గుండెపోటువల్ల. అప్పుడప్పుడొస్తుండేది. రాత్రి ఎక్కువగా వచ్చింది"

మరికొంతసేపు మాట్లాడుకొని చివరకు విడిపోయారు ఇద్దరూ. ఎదురుగా టీ స్టాల్లో 'టీ' త్రాగాలనిపించింది కాని కుదరదు. ఇంట్లో శవాన్ని, పెట్టుకొని అలాంటి కక్కుర్తి పని చేయరాదుట.

రోడ్డు మీద ఎదురయిన ముగ్గురి మిత్రులకు తన తండ్రి పోయిన సంగతి చెప్పి మొత్తంమీద ఇల్లు చేరుకున్నాడు శంకరం.

అమ్మ మూర్తీభవించిన శోక దేవతలా కూర్చొనుంది తండ్రి శవం ప్రక్క. నాన్నను చూస్తుంటే గుండె

---

"మా కుటుంబాలంతా కలసి ఒక్క మాటి మీద నిలబడి మంచివాణ్ణి యెంచుకోవాలి?"

"నిత్తం. యీ పరియాయం, తప్పకుండా ఆలాగే సేస్తాం. ఏది సెయ్యడానికి మాకు పాణాలుంటే కదా!"

"ఎల్లుండేకదా, యెలక్షన్!"

"అలాగా తప్పకుండా, యీ రాత్రే మీటింగడతాం!"


"ఇప్పటికే నా తోవి తేటలు తెచ్చుకుని, మీ బీద వాళ్ళలో ఒకణ్ణి నిజాయితీగలవాణ్ణి నిలబెట్టండి. మీ ఓట్లు వేసి గెలిపించి ప్రెసిడెంటు చేసుకోండి. దాంతో మీ స్థితిగతులు మార్తాయి" అన్నాడు మాష్టారు.

"బాబూ! మీరు సెప్పినట్టే. ఎల్లుండి ఎలకసన్లో మా ఓణ్ణి నిలబెడతాం ఈయేళే మాతోట్లో మీటింగ్ సేసుకుంటాం?

"ఆ సంగతి మెల్లగా ఆనోట ఆనోట ప్రెసిడెంట్ చెవిలో పడింది. ఆ యెదురు తిరిగే వాడికి కబురు పెట్టేడు...అంతే, ఆ రోజు మాటలు యీ రోజు వరకూ మరి లేవు.

"ఇదంతే!" అనుకున్నారు మేష్టారు. ప్రక్క మేష్టారులో మన 'కోపరేటివ్ స్టోర్' లా వుంది. క్రొత్త కొట్లకు కొత్తవల్స గ్రామ పరిస్థితి అన్నాడు.

ఎల్లప్పుడూ 'ఉషా' బనియన్లనే వాడండి.




USHA KNITTING COMPANY, TIRUPUR